# కాలమ్ దాటని కథ

ఒక త్రాగుబోతు రోజూకంటే కాస్త ఎక్కువగా త్రాగటంవల్ల అతనుండే కాలనీలో ఇళ్ళన్నీ తలక్రిందులుగా కనిపించసాగాయి! అయినా అతను జాగ్రత్తగా బయటి తలుపుల మీది నెంబర్లు దగ్గరగా వెళ్ళి చూస్తూ కంటి చూపు ఆనక నానా బాధ పడుతూ వున్నాడు.

ఇంతలో ఇంకో తాగుబోతు ఇలాగే వెతుకుతూ కనబడి పలకరించి "ఒకరికంటే ఇద్దరం వెతకటం తేలిక! మా యింటి నెంబరు అరవై ఆరు మీయింటి నెంబరు తొంభయి తొమ్మిది కదా! ఈ లైనులో నా నెంబరు కనిపిస్తే నన్ను కేక వేసెయ్! నీ నెంబరు కనిపిస్తే నిన్ను కేక వేస్తాను!" అన్నాడు.

అతని కంటే ఘనుడు

-ఎం.కె. సాయిసూర్య



ఇద్దరూ ఆవొప్పందంతో బయులుదేరారు. చివరికి మొదటివాడు తన ఇంటి నెంబరు గుర్తించి తలుపు కొట్టాడు. చీకట్లో తలుపు తెరిచిన మనిషి భార్యేనని అనుకుని "సారీ డాలింగ్! వెధవలు చిన్నపార్టీ అని-తొందరగానే ముగిద్దామని రౌండ్స్ పెంచేశారు!" అన్నాడు. ఆ మాటలు వింటూనే ఆ స్త్రీ అప్పటికే సిద్ధంగా వున్న చన్నీటి బొక్కెన అతని నెత్తిన గుమ్మరించి- "ఎటూ తెల్లారిందిగా! ఆ పాలబూతు కెళ్ళి పాల పాకెట్ పట్టుకు తగలడాలని తెలియదూ!" అంది రెండు రూపాయలు చేతిలో పెట్టి. కనీసం అప్పటికైనా తన ఇల్లు దొరికినందుకు సంతోషించిన మొదటివాడు పాలపాకెట్ కోసం పోతుంటే ఓ తలుపు బయట పడుకున్న రెండవ వాడు కనిపిస్తే ఆ ఇల్లే అతనిదని గుర్తించిన మొదటివాడు.... "ఏం బ్రదర్ ఈ యిల్లేగా! బయట పడకేశావేమిటి?".... అన్నాడు.

"మా ఆవిడ నామీద కోపంతో ఇంటికి తాళంవేసి పుట్టింటికి వెళ్ళి వారంఅయ్యింది! ఇంకో వారం ఇలాగే సర్దుకోవాలి!" అన్నాడు ముడుచుకు పడుకుంటూ.

"ఊం. వంశోద్ధారకుడు కదా అని వీడికి నెల నెలా నూటయాభై రూపాయలు పాకెట్ మనీగా యిస్తుంటే. అది చాలక చెల్లెలు పొదుపు చేసుకుని దాచుకున్న డబ్బును కూడా 'కాకా'పట్టి లాగేస్తుంటాడు. దీనికితోడు నేనిచ్చిన పాకెట్ మనీ అయిపోయిందంటూ అప్పుడప్పుడూ పాతిక. యాభై యిమ్మంటుంటాడు"కాస్సంత బాధగా కొడుకు గురించి చెప్పాడు సుధాకర్.

"మీ వాడికి గర్ల్‌ఫ్రెండ్స్ కూడా బాగానే వున్నట్లుంది" అన్నాడు చిరంజీవి. చిరునవ్వుతో.

"ఉన్నారు"ముభావంగా జవాబుచెప్పాడు సుధాకర్.

"మీ వంటమనిషి నాగరత్నం...." చిరంజీవి మాట పూర్తి చెయ్యకముందే "పిలవమంటావా?"అనిఅడిగాడు సుధాకర్.

"ఉహూం ఇప్పుడే అక్ఖర్లేదు.మీ వంట మనిషి నాగరత్నం పిన్నియర్ అనే విషయం నాకు తెలుసుగాని నేరస్తుడు మనకు పట్టుబడేంతవరకూ యీ యింట్లో అందర్నీ అనుమానితులుగానే భావించి. ప్రశ్నించి. పరిశోధన జరపాలి" అంటూ కొద్దిసేపు ఆగి—

"నాగరత్నంఅవివాహిత- యవ్వనంలో వుంది ఆమె ఎవరితోనైనా తిరగడంగాని. అక్రమ సంబంధాలు పెట్టుకోవడంగాని నువ్వు ఎప్పుడైనా గమనించావా?"

తల అడ్డంగా వూపాడు సుధాకర్.

"ఇంతవరకూ నా దృష్టికి అటువంటివేం రాలేదు. కాని. మాకు వుదయంపూట పాలు తెచ్చేవాడితో మాత్రం చనువుగా మాట్లాడటం చాలాసార్లు నేను గమనించాను "

"సరే. నాగరత్నంను పిలు." అన్నాడు చిరంజీవి.

నాగరత్నం వచ్చేక ఆమెను ఎక్కువగా ప్రశ్నించలేదు. "నీకు ఎవరిమీదనైనా అనుమానం వుందా?" అని మాత్రం ప్రశ్నించాడు. ఆమె తలను 'లేదు' అన్నట్లుగా ఊపింది.

"సరే. నువ్వెళ్ళి నీ పని చూసుకో"అని చెప్పి. సుధాకర్‌ను జయలక్ష్మిని పిలుచుకు రమ్మన్నాడు చిరంజీవి.

సుధాకర్ పలిక్కిపడ్డాడు.

"అంటే. నా మిసెస్ కూడా అనుమానితురాలేనా?"

"యస్. నేరస్తుడుదొరకాలంటే తప్పదు మరి."

మరింక చేసేదిలేక సుధాకర్ వెళ్ళి తన భార్యను పిలుచుకొచ్చాడు.

"నమస్కారం అన్నయ్యగారు. ఎన్నడూ జరగనిది ఈ రోజు జరిగింది. ఇంతవరకు కనీసం ఈ ఇంట్లో ఏ చిన్న వస్తువూ పోలేదు." విచారవదనంతో సోఫాలో కూర్చుని అంది జయలక్ష్మి.

"మీకు ఎవరిమీదనైనా అనుమానంగా వుందా?"ప్రశ్నించాడుచిరంజీవి. లేదన్నట్లు చెప్పింది. మరింక ఆమెను ప్రశ్నించడానికి ఏం తోచకపోవడంతో "మీరిక వెళ్ళిపోవచ్చు...."అని చెప్పాడు చిరంజీవి.

"అందర్నీ ప్రశ్నించావు. నేనుమాత్రం మిగిలిపోయాను. నేరస్తుడు దొరికేంతవరకూ అందరూ అనుమానితులేగదా! నన్నూ ప్రశ్నించు...." చిన్నగా మందహాసం గావించాడు సుధాకర్.

"అనుమానం వున్నంత మాత్రాన నేరస్తుడి క్రింద లెక్కకాదు. గొలుసు ఈ యింట్లో పోయింది. ఇంట్లో వున్నది అయిదు మంది మాత్రమే. వీరిలో ఎవరో ఒకరు ఆ వస్తువును కాజేసి వుండాలి. ఆ వ్యక్తి దొరకాలంటే అందర్నీ ప్రశ్నించక తప్పదు. అలా ప్రశ్నించడం వలన నేరస్తుణ్ణి కనుగొనడానికి ఏదైనా ఆధారం దొరకవచ్చు. అనుమానం మీదనే యింట్లో వాళ్ళందర్ని ప్రశ్నిస్తున్నానని ఎందుకనుకోవాలి? కేవలం అనుమానం వల్లనే కాకుండా ఏదైనా 'క్లూ' దొరకవచ్చుననే ఆశతో ప్రశ్నిస్తున్నానని ఎందుకనుకోకూడదూ?" చిరంజీవి ప్రశ్నకు సుధాకర్ జవాబు యివ్వలేదు.

సమస్య కాస్తంత జటిలంగా కనిపించింది చిరంజీవికి.

"ఇంట్లో దొంగను ఈశ్వరుడైనా పట్టలేడని చాలామంది అంటుంటారుగాని అది నిజంకాదని తాను నిరూపించాలి. నిరూపించి తీరాలి! లేకపోతే. ఎటువంటి కేసునైనా పరిష్కరించగల పోలీసాఫీసరుగా పేరు తెచ్చుకున్న తన పరువు ఏంకావాలి?

తీవ్రంగా ఆలోచించసాగేడు చిరంజీవి.

'ఈ కేసును చిరంజీవి ఎలాగ తేల్చగలుగుతాడో చూడాలి! తామిద్దరూ ఒకేసారి సబ్ యిన్స్పెక్టర్లుగా జాయినయినా ఇప్పుడు ఈ చిరంజీవి తనకన్నా పెద్ద హోదాలో వున్నాడు. గొలుసు సంగతి దేవుడెరుగును గాని. ముందు చిరంజీవి తెలివిగా నేరస్తుడ్ని పట్టుకోలేకపోతే. వాడి తెలివితేటలు ఏపాటివో వెల్లడవుతాయి' మనసులో అనుకున్నాడు సుధాకర్.

ఆలోచనల్లో నిమగ్నమైన చిరంజీవికి బుర్రలో ఏదో మెరుపు మెరిసినట్లు అయింది. టేబుల్ మీద వున్న ఫోనును దగ్గరకు